క్లుప్తంగా

రామాలయ వార్షికోత్సవం



చుండూరు(భట్టిప్రోలు): చుండూరు మండలం వలివేరు రెడ్లవారి రామ మందిరం ఆరో వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అన్నదానం నిర్వహించారు. కులమతాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. 1,500 మందికి అన్నదానం చేసినట్టు నిర్వాహకులు తమ్మా కోటిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో తమ్మా అంకిరెడ్డి–సునీత దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్య మోహనరెడ్డి, సర్పంచ్ పందిపాటి ఏసు, గాదె శివరామ కృష్ణారెడ్డి, వి. వెంకట్రామిరెడ్డి, చీడేపూడి సాంబిరెడ్డి, ఆరమళ్ల మహేశ్వరరెడ్డి, తమ్మా వెంకట రామిరెడ్డి, కొండా సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రంగు చేపల పెంపకంపై శిక్షణ



నిజాంపట్నం: స్వయం సహాయక బృందాలకు శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి షేక్ కౌసర్ తెలిపారు. నిజాంపట్నం సచివాలయం –4 ఆవరణంలో గ్లాసు ట్యాంకుల తయారీ, రంగు చేపల పెంపకంపై స్వయం సహాయక సంఘాలకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. షేక్ కౌసర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతోందని చెప్పారు. అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ, గ్రీన్ క్లైయిమేట్ ఫండ్(జీసీఎఫ్) నిధులతో తీరప్రాంత మత్స్య, పర్యావరణ సంసిద్ధత పెంపు, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన ద్వారా జీవనోపాధి పెంపునకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు వివరించారు.

భక్తులకు మజ్జిగ పంపిణీ



బాపట్ల: కొండపాటూరు పోలేరమ్మ తిరునాళ్ళ సందర్భంగా బాపట్ల పట్టణంలోని పెదనందిపాడు బస్టాండ్ వద్ద తిరునాళ్లకు వెళ్లే భక్తులకు సహృదయ ఫౌండేషన్ మజ్జిగ పంపిణీ చేపట్టింది. కార్యక్రమంలో సంస్థ సభ్యులు గూడా భట్టు శర్మ, కొలను మోహన్, శ్రీకాంత్, పులిగడ్డ రామారావు, శ్రీరామమూర్తి, బాలనారాయణ, కాళిదాస్ నాగరాజు, వెంకటేశ్వర్లు, సాయి గణేష్, కిషోర్, మాణిక్యం, పద్మవల్లి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడు మృతి



భట్టిప్రోలు: ఆర్టీసీ బస్సులో ఓ వ్యక్తి హఠాన్మరణం చెందిన ఘటన ఇది. మంగళవారం సాయంత్రం రేపల్లె నుంచి విజయవాడ వైపు వెళ్లే కరకట్ట బస్సు భట్టిప్రోలు మండలం ఓలేరు వద్దకు రాగానే విజయవాడకు చెందిన మందపాకల హరనాథ్‌బాబు (60)కి వాంతులు అయ్యాయి. ఆ తరువాత పెదపులివర్రు వరకు వచ్చే సరికి తల వాల్చేశాడు. కొన ఊపిరితో ఉన్న హరనాథ్‌బాబును డ్రైవర్, కండక్టర్ బస్సులోనే వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. అప్పటికే అతని ప్రాణం పోయింది. పోలీసులు అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు.

ట్రాక్టర్ ఢీకొని మోటార్‌సైక్లిస్టు మృతి



వేమూరు: మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తి ట్రాక్టర్ ఢీకొట్టడంతో మరణించాడు. ఈ దుర్ఘటన మంగళవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన పాముల భాగ్యరావు ద్విచక్ర వాహనంపై తెనాలి వెళ్తుండగా.. తెనాలి నుంచి కొల్లూరుకు వెళ్తున్న ట్రాక్టర్ వేమూరు గ్యాస్ గోడౌన్ వద్ద ఢీకొట్టింది. ప్రమాదంలో భాగ్యరావు అక్కడికక్కడే మరణించాడు. భాగ్యరావు మద్యం సేవించి ఉన్నట్టు ఎస్‌ఐ చోడయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

అధిక లోడుతో వెళుతున్న లారీకి జరిమానా

తెనాలి రూరల్: అధిక లోడుతో వెళుతున్న లారీకి అధికారులు జరిమానా విధించారు. కొల్లిపర మండలం అత్తోట వద్ద అధిక ఇసుక లోడుతో వెళుతున్న లారీలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తెనాలి ఇన్‌స్పెక్టర్ ఏవీ చలం, సిబ్బంది మంగళవారం గుర్తించారు. లారీ యజమానికి రూ.ఎనిమిది వేల జరిమానా విధించారు.



భట్టిప్రోలు మండలం పల్లెకోనలో..



భట్టిప్రోలులో..



చుండూరు మండలం వలివేరులో..



కొల్లూరు లూథరన్ చర్చి సమీపంలో..



కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెంలో..

జన నినాదం.. జగనన్నే మా భవిష్యత్

- వాడవాడలా ఉత్సాహంగా మా నమ్మకం నువ్వే జగన్
- ఇంటింటికీ వైఎస్సార్‌సీపీ నాయకులు
- ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు



భట్టిప్రోలు మండలం సూరేపల్లిలో పథకాల గురించి వివరిస్తున్న చందన్ నాగ్

బాపట్ల/భట్టిప్రోలు/కొల్లూరు/కర్లపాలెం/రేపల్లె/వేమూరు: బాపట్ల, రేపల్లె, వేమూరు నియోజకవర్గాల్లో జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్ల ప్రభుత్వ పనితీరు గురించి వివరిస్తున్నారు. ప్రతి గడపలో పార్టీ నేతలకు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభిస్తోంది. జగనన్నే మా భవిష్యత్ అంటూ జనం నినదిస్తున్నారు. వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో మంగళవారం వెదురుపల్లి రామయ్య కాలనీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గుంజి ఏడుకొండలు, భోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మారిన ఎలీషా, గుర్రం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తనయుడు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చందన్ నాగ్ ఆధ్వర్యంలో భట్టిప్రోలు మండలం సూరేపల్లి సచివాలయ పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. చందననాగ్‌తో కలిసి జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు(చినబుజ్జి), నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రతి ఇంటికీ మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అంటించి, కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు రావు రాజేశ్వరి శేఖరం, సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి బాబురావు, పాలాటి హనుమంతరావు, జల్లి సుధీర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.
- భట్టిప్రోలు మండలం పల్లెకోనలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ శేరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. సర్పంచులు బొల్లెద్దు రాజమ్మ ప్రతాప్, జయవరపు రాధాకృష్ణమూర్తి, పెద్దిశెట్టి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు దున్నా తిరుపతిబాబు, మాజీ సర్పంచ్ మండవ రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
- భట్టిప్రోలు–1, 2 సచివాలయాల పరిధిలో జరిగిన కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు(నాని), ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, తలకొల యలమంద, వేల్పూరి బాలసుబ్రహ్మణ్యం, షేక్ అబ్దుల్ కరీమ్, మద్దుల రామ్‌ప్రకాష్(రాముడు), పెరికల శ్యామ్, వేల్పూరి నాగేశ్వరరావు, చేబ్రోలు నాగార్జున, దాసరి ఫణీంద్ర, దాసరి ఉదయశేఖరి, డాకరి విజయ్ కుమార్ పాల్గొన్నారు.
- చుండూరు మండలంలోని వలివేరులో జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమాన్ని సర్పంచ్ పందిపాటి ఏసు ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ మండల కన్వీనర్ గాదె శివరామకృష్ణ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు అమృతలూరి ప్రవీణ్, నాయకులు పి.వెంకయ్య, చీడేపూడి సాంబిరెడ్డి, భీమవరపు శివనాగిరెడ్డి, పాలపర్తి మల్లేశ్వరి, భుదాటి సాంబయ్య పాల్గొన్నారు.
- కొల్లూరు మండలంలోని 16 సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం మంగళవారం జరిగింది. కొల్లూరు లూథరన్ చర్చి, జగ్జీవన్ రామ్ కాలనీలలో జరిగిన కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ మురాల రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు అయిల సుబ్బారావు, కూచిపూడి మోషే, ఆళ్లమూడి మధు, కంచర్ల వెంకటేశ్వరరావు, మునిపల్లి సురేష్ పాల్గొన్నారు.
- కర్లపాలెం మండలంలో సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట వెంకటేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం దమ్మనవారిపాలెం, సమ్మెటవారిపాలెం, నల్లమోతువారిపాలెం, చింతాయపాలెం, యాజలి గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కేసాని వరప్రసాద్ పాల్గొన్నారు.
- రేపల్లె పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం పట్టణ కన్వీనర్ కొత్తపల్లి శ్రీవాణి, 8వ వార్డులో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ వైస్‌చైర్మన్లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త తదితరులు జగనన్న మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మోర్లవారిపాలెంలో సర్పంచ్ లక్ష్మీ తిరుపతమ్మ, పేటేరులో సర్పంచ్ వసుమతి, మండల ఉపాధ్యక్షురాలు రావు నెహ్రూ లక్ష్మి, పెనుమూడిలో దారం విజయ్‌తోపాటు అన్ని పంచాయతీలు, పట్టణంలోని వార్డుల్లో కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు పర్యటించి ప్రజలకు పథకాల గురించి వివరించి స్టిక్కర్‌లను అతికించారు.
- చుండూరులో గ్రామ సర్పంచ్ ఉయ్యూరి అప్పిరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది.

పిల్లల భవిష్యత్‌కు సీఎం జగన్ బంగారు బాట



కుచ్చెళ్లపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున
- కుచ్చెళ్లపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం

కుచ్చెళ్లపాడు(వేమూరు) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాలకూ మేలు జరిగిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. వేమూరు మండలంలోని కుచ్చెళ్లపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం మంత్రి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రతి గడపా పొందిన లబ్ధి గురించి వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేశారని కొనియాడారు. మనబడి నాడు–నేడుతో పాఠశాలల రూపురేఖలు మార్చేశారని పేర్కొన్నారు. పేదలందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణాలు చేపట్టారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యల్లమాటి మోహన్, మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, తాడి కొండ శ్రీనుబాబు, గ్రామ సర్పంచ్ గాజుల వెంకట సుబ్బయ్య, గాజుల నాగ శిరీషిక గాజుల వెంకటేశ్వరరావు, రంగి శెట్టి పాములు, నామన బాబురావు, కనపర్తి సజ్జనరావు, కనపర్తి బాబురావు, పెరికల నరసింహరావు, పెరికల ముసలయ్య, గాజుల సత్యనారాయణ, వేమూ రామరాజు, రామా పవన్ కుమార్, గాజులు భాను ప్రకాశ్, గాజులు మోహన్, తాడి కొండ శ్రీనివాసరావు, తాడి కొండ వెంకటేశ్వరరావు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కొల్లూరు ఎస్సీ ఏరియాలో..



రేపల్లె 8వవార్డులో..



రేపల్లె 12వ వార్డులో..



చుండూరులో..



రేపల్లె పట్టణంలో ప్రజలకు పథకాల గురించి వివరిస్తున్న నాయకులు

క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

తెనాలి టౌన్: రూరల్ మండలం నందివెలుగులోని మహర్షి దయానంద వృద్ధాశ్రమంలో మంగళవారం క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆశ్రమంలో సర్వే నిర్వహించారు. తెనాలి టీబీ యూనిట్ సూపర్‌వైజర్ టి.రవికుమార్ మాట్లాడుతూ రోగ నిరోధక శక్తి తగిన వారికి క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ ఉందన్నారు.

షిరిడి సాయి వృద్ధాశ్రమంలో అన్నదానం

తెనాలి టౌన్: గాంధీనగర్‌లోని షిరిడి సాయి వృద్ధాశ్రమంలో వృద్ధులకు శ్రీ వెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. యోగా సభ్యులు బండికాంతారావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుర్రా శ్రీనివాసరావు, ఎస్వీయోగ కన్వీనర్ ఎం.రమణయ్య పాల్గొన్నారు.

పరిమితికి మించి విద్యుత్ వాడకానికి జరిమానా



కొల్లూరు : పరిమితికి మించి కరెంట్ వాడుతున్న వినియోగదారులకు విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు మంగళవారం అపరాధ రుసుం విధించారు. మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ మీటర్లు తనిఖీ చేసిన విజిలెన్స్ బృందం అధిక విద్యుత్ వాడుతున్న వినియోగదారులను గుర్తించి వారికి రూ.6.82 లక్షల అపరాధ రుసుము విధించింది. నిర్ణీత గడువులోపు రుసుం చెల్లించాలని ఆదేశించింది. కార్యక్రమంలో అధికారులు కేవీఎల్ఎస్ మూర్తి, వి.వి.చిరంజీవి, కె.రాజశేఖర్, కె.సుధాకర్‌బాబు పాల్గొన్నారు.

జ్యోతీరావు పూలే ఆదర్శనీయులు



బాపట్లలో జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



రేపల్లెలో జ్యోతీరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బాపట్లఅర్బన్/రేపల్లె/భట్టిప్రోలు/కొల్లూరు/కర్లపాలెం: బలహీనవర్గాల అభ్యున్నతికి జ్యోతీరావు పూలే ఎనలేని కృషి చేశారని వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు చల్లా రామయ్య చెప్పారు. మంగళవారం చీలురోడ్డు సెంటర్ దగ్గర మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు యల్లావుల సోహిత్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షుడు పీతా వేణుగోపాల్, ఏపీ రోడ్ డెవలప్‌మెంట్ అథారిటీ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, భావపురి విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వరరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా కార్యదర్శులు మారం రవికుమార్, ఈడే శ్రీనివాసరావు, న్యాయ సలహాదారుడు అంగలకుదురు నటరాజన్, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షుడు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, మహిళా అధ్యక్షురాలు కంకణాల బాలమ్మ, నాయకులు గోపి తదితరులు పాల్గొన్నారు.
- బాపట్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు ఆధ్వర్యంలో పూలే జయంత్యుత్సవం జరిగింది. కార్యక్రమంలో ఎంపీడీఓ రాధాకృష్ణ, గ్రామీణ నీటి సరఫరా డీఈఈ శ్రీనివాస్, బాపట్ల డీఎల్‌పీఓ శరత్ బాబు, ఏఈ మంజూర్ బాషా, ఏఓ రజని పాల్గొన్నారు.
- వైఎస్సార్ సీపీ రేపల్లె పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం జ్యోతీరావు పూలే జయంత్యుత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, రేపల్లె చేనేత సొసైటీ అధ్యక్షుడు పట్టెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.
- రేపల్లె సీపీఎం కార్యాలయంలో జ్యోతీరావుపూలే జయంత్యుత్సవం నిర్వహించారు. పార్టీ పట్టణ కార్యదర్శి మణిలాల్ తదితరులు పాల్గొన్నారు. జై భీమ్ భారత్ పార్టీ, టీడీపీ కార్యాలయాల్లోనూ మహాత్మా జ్యోతీరావు పూలే జయంత్యుత్సవం నిర్వహించారు.
- భట్టిప్రోలు ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో జ్యోతీరావు పూలే జయంత్యుత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీటీసీ సభ్యులు డొక్కు నాగకుమారి, కొతరపు పద్మావతి, సూపరింటెండెంట్ సీహెచ్ జలజ, మండల సమాఖ్య ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ, పంచాయతీరాజ్ ఏఈ కె.శేతు రామచంద్రరరావు, దావూరి నాగమల్లేశ్వరరావు, తిరువీధుల బాలాజీ, డొక్కు ప్రకాష్ పాల్గొన్నారు.



భట్టిప్రోలులో జ్యోతీరావుపూలే చిత్రపటం వద్ద నివాళి

- ఐలవరం నుంచి భట్టిప్రోలు వరకు బీసీ సంక్షేమ సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు.
- కొల్లూరులోని ప్రజా సంఘాల భవనంలో ప్రజా సంఘాల నాయకుడు బొనిగల సుబ్బారావు ఆధ్వర్యంలో జ్యోతీరావు పూలే జయంత్యుత్సవం నిర్వహించారు. ప్రజాసంఘాల నాయకులు దివ్య, మస్తాన్‌రావు, శోభన్ పాల్గొన్నారు.
- కర్లపాలెం ఐలాండ్ సెంటర్లో అంబేడ్కర్ యువ జన సేవా సమాఖ్య గౌరవ అధ్యక్షుడు మందపాటి పరమానందకుమార్, అధ్యక్షుడు పేరలి ధనుంజయ్ ఆధ్వర్యంలో జ్యోతీరావు పూలే జయంత్యుత్సవం నిర్వహించారు.



భట్టిప్రోలులో ర్యాలీలో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు



కొల్లూరు ప్రజాసంఘాల భవనంలో..



కర్లపాలెంలో..

ప్రాణ సన్‌కటం

- రోజురోజుకూ ఉష్ణోగ్రతల పెరుగుదల
- ఉదయం 9 గంటల నుంచే భానుడి ప్రతాపం
- నిర్మానుష్యంగా రహదారులు



నిర్మానుష్యంగా ఉన్న భట్టిప్రోలు బస్టాండ్

భట్టిప్రోలు: ఎండలు మండుతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ఫలితంగా రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం 11 గంటలు దాటిన తర్వాత ఇళ్ల నుంచి బయటకు రావడానికే జనం జంకుతున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు ఇదే పరిస్థితి ఉంటుంది. ఉష్ణతాపానికి తోడు వడగాడ్పులూ వీస్తున్నాయి. భట్టిప్రోలులో సోమవారం 38 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 15వ తేదీ తర్వాత నుంచి 40 డిగ్రీల పైబడి నమోదయ్యే ఆస్కారం ఉన్నట్టు వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ దశలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వడదెబ్బ వల్ల అధిక రక్తపోటు, గుండెజబ్బులు ప్రబలే ఆస్కారం ఉందని హెచ్చరిస్తున్నారు. శరీర ఉష్ణోగ్రత పెరగడం, నాడి వేగంగా కొట్టుకోవడం, తలనొప్పి, శరీరం పొడి బారడం, తడి ఆరిన నాలుక, ఫిట్సు, పాక్షిక, పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్లడం వడదెబ్బ లక్షణాలు.

ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి



సాధ్యమైనంతవరకు మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు రాకూడదు. తప్పని సరిగా బయటకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఉప్పు కలిపిన పళ్ల రసాలు తాగాలి. గొడుగును ఉపయోగించాలి. వేసవిలో తెల్లని దుస్తులు, తలపై టోపీ లేదా రుమాల ధరించాలి. ఆల్కహాలుకు దూరంగా ఉండాలి. గది ఉష్ణోగ్రతలను తగ్గించడానికి కిటికీలు, తలుపులకు తెరలను వాడాలి. ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండీషనర్లు ఉపయోగించవచ్చు. ఎండలో పని చేయాల్సి వచ్చినప్పుడు ప్రతి 30 నిమిషాలకు ద్రవ పదార్థాలను అధికంగా తీసుకోవాలి.

– చావలి రామలక్ష్మి, పీహెచ్‌సీ వైద్యురాలు, వెల్లటూరు

పోలేరమ్మ జాతర

చెరుకుపల్లి: చెరుకుపల్లి గ్రామదేవత పోలేరమ్మ తిరునాళ్ల మహోత్సవం మంగళవారం వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి వేకువజామునే సుప్రభాత సేవలతో అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు, పువ్వులతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అమ్మవారికి సారె, సద్దినైవేద్యాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు.